నాణ్యమైన విద్య అందించాలి

తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

ఎలిగేడు, డిసెంబర్ 27: ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటుగా వారి మానసిక, శారీరక ఎదుగుదలకు చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. బుధవారం ఆయన మండలంలోని సుల్తాన్‌పూర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. పాఠశాల నిర్వహణపై ఉపాధ్యాయులను అడిగితెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. ఇంటర్నెట్ ద్వారా సమాజంలో వస్తున్న మార్పులు, మార్కెట్‌లో వస్తున్న కొత్త టెక్నాలజీ, ఉపాధి అవకాశాలు లాంటి అంశాలను తెలుసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా బోధించాలని, పాఠ్యాంశాలపై వార్షిక, నెలవారీ ప్రణాళికలు తయారు చేసుకొని టీఎల్ఎం ప్రకారంగా కట్టుదిట్టమైన బోధన చేయాలన్నారు. ప్రతినెల మూడో శనివారం నిర్వహించే పేరెంట్స్-టీచర్ సమావేశంలో పాఠశాలలో జరిగే విద్యాబోధనపై డెమో నిర్వహించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి డీ మాధవి ఉన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ట్రినిటీ విద్యార్థులు

పతకాలు సాధించిన విద్యార్థులతో చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 27 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలల డిప్లొమా విద్యార్థులు ఇటీవల జరిగిన డిస్ట్రిక్ లెవెల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో భాగంగా నిర్వహించిన కబడ్డీలో పాల్గొని ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో రెండో స్థానంలో గెలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి బుధవారం అభినందించారు. కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణిగణేశ్, ఏవో సురేశ్, నటరాజన్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన ఉండాలి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు, సీఆర్వో ప్రతినిధులు

కోల్‌సిటీ, డిసెంబర్ 27: హక్కులపై అవగాహన కలిగి ఉండాలని డీఆర్డీఏ అధికారి సునీత వినియోగదారులకు సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సీఆర్వో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తౌటం చేతన సోనీ ఆధ్వర్యంలో గోదావరిఖని జడ్పీ స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బుధవారం బహుమతులను ప్రదానం చేశారు. నిత్యం ఏదొక చోట వినియోగదారుడు హక్కులపై అవగాహన లేక మోసపోతూనే ఉంటాడన్నారు. సీఆర్ఓ ప్రతినిధులు వినియోగదారుల హక్కులపై జాగృతం చేయడం అభినందనీయమన్నారు. ఇక్కడ సీఆర్వో రాజన్న సిరిసిల్ల జోనల్ అధ్యక్షుడు కోటేశ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, కోశాధికారి రాజయ్య, పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అఖిల్, రాంమ్మోహన్, ముఖేష్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి రాజ్యలక్ష్మి, శ్రీనివాస్, లక్ష్మీరాజం, సిరిపురం శ్రీనివాస్, విద్య ఉన్నారు.

నేషనల్ ఫుట్‌బాల్ టెన్నిస్ పోటీలకు ఎంపిక

పాలకుర్తి, డిసంబర్27: బసంత్‌నగర్ ఐఎంఎస్ పాఠశాల విద్యార్థులు నేషనల్ ఫుట్‌బాల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌కు ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ లక్ష్మణ్ తెలిపారు. డీ రణదీప్, రిథ్విక్‌యాదవ్, హర్షకుమార్ ఈనెల 30 నుంచి తమిళనాడు రాష్ట్రంలోని సేలమ్‌లో జరిగే జాతీయస్థాయి ఫుట్‌బాల్ టెన్నిస్ పోటీలకు రాష్ట్రం తరపున పాల్గొంటున్నట్లు తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ వీ మహేంద్రన్ అభినందించారు.

ఎన్టీపీసీలో సీఐఎస్ఎఫ్ ఐజీ పర్యటన

జ్యోతినగర్, డిసెంబర్ 27: రామగుండం ఎన్టీపీసీలో బుధవారం సీఐఎస్ఎఫ్ ఐజీ శరవణన్ పర్యటించారు. చెన్నయ్ సీఐఎస్ఎఫ్ హెడ్‌క్వార్టర్స్ నుంచి విచ్చేసిన ఐజీ ఎన్టీపీసీ ప్లాంట్‌లో భద్రాత చర్యలను పరిశీలించారు. అనంతరం సీఐఎస్ఎఫ్ బ్యారక్‌కు వెళ్లిన ఐజీ సిబ్బందితో దర్బార్ నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు సిబ్బంది ఐజీకి గౌరవ వందనం సమర్పించారు. ఆయన వెంట సీనియర్ సీఐఎస్ఎఫ్ కమాండెంట్ ముఖేశ్‌కుమార్, డిప్యూటీ కమాండెంట్ ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్27: నేరాల నియంత్రణపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేశ్ సూచించారు. కాల్వశ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇక్కడ ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

దొంగ ఆచూకీ తెలియజేస్తే పారితోషికం

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 27: పెద్దపల్లి వాసులు చైన్‌స్నాచర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అర్కుటి మహేందర్ తెలిపారు. బుధవారం ఎస్ఐ మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 25న భూంనగర్, ఓ ఇంటిలో నివాసం ఉండే ఒంటరి మహిళ మెడలోంచి దాదాపు 3మూడు తూలాల పావు బంగారు తాడును ఎత్తుకెళ్లాడని తెలిపారు. దొంగ ఆచూకీ తెలియజేసిన వారికి తగిన పారితోషికం అందజేయడంతో పాటు వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మరిన్ని వివరాల కోసం ఎస్ఐ మహేందర్ ఫోన్ నం, 8712656506, ఎస్ఐ-2 మల్లేశ్ ఫోన్ నం, 8341039903, 8712656507కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

అభివృద్ధి పనులకు సహకరించాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు

ఎలిగేడు : కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

ఎలిగేడు, డిసెంబర్ 27: అభివృద్ధి పనులు, సంక్షేమం కోసం అన్నివర్గాలు ఎలాంటి భేషజాలకు పోకుండా సహకరించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కోరారు.. ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రమాణ స్వీకారం తర్వాత మొదటగా ఆయన సొంత మండలమైన ఎలిగేడుకు వచ్చారు. ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎలిగేడు, లాలపల్లి, లోకపేట, ధూళికట్ట, ముప్పిరితోట, సుల్తాన్‌పూర్, బురహన్‌మియాపేట, శివపల్లి, నర్సాపూర్ గ్రామాల్లోని 45 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ. 45,05,220 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు గ్రామస్తులు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభయహస్తం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని చెప్పారు. నేటి నుంచి వచ్చే నెల జనవరి 6 వరకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. ఎన్నికలకు ముందు తాను ఇచ్చిన హామీ ప్రకారం ఎలిగేడులో తప్పకుండా పోలీస్ స్టేషన్, ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేస్తామని, వీటి గురించి తాను మొన్నటి అసెంబ్లీలో సీఎంకు లేఖను అందించానని తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు సామ రాజేశ్వరరెడ్డి, తహసీల్దార్ జక్కని స్వర్ణ, ఆర్ఐలు శైలజ, రజనీ, రజిత, జడ్పీ వైస్ చైర్మన్ మండిగ రేణుక-రాజనర్సయ్య, ఎంపీపీ తానిపర్తి ప్రవంతి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు దుగ్యాల సంతోష్‌రావు, సర్పంచులు బూర్ల సింధూజ, సింగిరెడ్డి ఎల్లవ్వ-రాజేశ్వరరెడ్డి, గొల్లె కావేరి-భూమేశ్, పెద్దోల్ల అయిలయ్య, అర్శనపెల్లి వెంకటేశ్వరరావు, దుగ్యాల శ్వేత, ఎలిగేడు ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వరరావు, బూర్ల వెంకటసత్యం, ఏలేటి వెంకటరెడ్డి, ఎలిగేడు విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, పెద్దపల్లి దేవరాజ్. మాజీ ఎంపీటీసీ బూర్ల సత్యనారాయణ, బాల్‌సాని పర్శరాములు గౌడ్, మాజీ జడ్పీటీసీ తార-పర్శరాములుగౌడ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తు చేయాలి

ఓదెల, డిసెంబర్ 27: కాంగ్రెస్ అమలు చేయనున్న ఆరు గ్యారెంటీల కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు కోరారు. బుధవారం పిట్టలఎల్లయ్యపల్లెలో పంచాయతీ బిల్డింగ్, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల బాగు కోసమే ఆరుగ్యారెంటీలను అమలు చేయనున్నామని చెప్పారు. కొత్తగా ఏర్పాటైన జీపీలో రేషన్ షాపు మంజూరుచేస్తానని, మట్టిరోడ్లను సీసీ రోడ్లుగా మారుస్తానని హామీని ఇచ్చారు. ఎస్సారెస్పీ కాల్వ నీళ్లు చివరి వరకు అందిస్తామన్నారు. ధాన్యం కొనుగోళ్లలో కటింగ్ లేకుండా చూస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా ఉంటుందని తెలిపారు. ఎవరికీ ఏ సమస్య వచ్చిన తనకు నేరుగా ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు. జీపీ బిల్డింగ్‌కు రెండు గుంటల భూమిని దానమిచ్చిన సర్పంచ్‌ను అభినందించారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారి గ్రామానికి రావడంతో శాలువాలతో గ్రామస్తులు సన్మానించారు. సర్పంచ్ పిట్టల సరిత- రవికుమార్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, నాయకులు గుండేటి ఐలయ్యయాదవ్, భైరి రవిగౌడ్, అంబాల కొమురయ్య, కందుల అశోక్, యాదగిరి సమ్మ య్య, సామ రాజు, కోట నిరంజన్‌రెడ్డి, వంగ శ్రీనివాస్, తుంగాని శ్రీనివాస్, చొప్పరి రాజయ్య, కుంచం మల్లయ్య, నాగపూరి రవి, క్యాతం వెంకటేశ్వర్లు, చింతం కుమారస్వామి, పీఆర్ఏఈ జిన్న సమ్మిరెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయాభివృద్ధికి కృషి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 27: పెద్దపల్లిలోని అయ్యప్ప ఆలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. బుధవారం ఆలయంలో శ్రీమహాగణపతి హోమం నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అయ్యప్పను కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం దీక్షాపరులు ఎమ్మెల్యేను శాలువతో సత్కరించారు. ఇక్కడ ఆలయ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి, మందల సత్యనారాయణరెడ్డి, బొంకూరి బాబ్జి, కౌన్సిలర్ నూగిల్ల మల్లయ్య, శ్రీనివాస్, పొగాల శ్రీకాంత్, సంతోష్ త పాల్గొన్నారు .

చిన్నారుల పెద్దమనస్సు

ఓదెల, డిసెంబర్ 27: మండలంలోని కొమిరెకు చెందిన నాగపూరి శ్రీనివాస్ ఆనారోగ్యంతో మంచం పట్టి నిస్సాహాయస్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న సుల్తానాబాద్‌కు చెందిన ద్వారాకనగర్ నివాసులు ఏగోలపు సదయ్యగౌడ్ పిల్లలు జ్యోషిక, కౌశిక్ రూ.4వేలను శ్రీనివాస్‌కు బుధవారం సాయమందించి పెద్ద మనస్సు చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆ పిల్లలు మాట్లాడుతూ డిసెంబర్ 31 లాంటి వేడుకలకు దుబారాగా ఖర్చుచేయకుండా నిరుపేదకు సాయం చేసినట్లు చెప్పారు. కాగా గ్రామస్తులు చిన్నారులను అభినందించారు.

ముత్తారంలో వైద్యశిబిరం

ముత్తారం, డిసెంబర్ 27: మండల కేంద్రంలో ఎస్టీ కాలనీలో బుధవారం ప్రభుత్వ వైద్యాధికారి అమరేందర్‌రావు ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. 50 మందికి పరీక్షలు చేశారు. ఇక్కడ హెల్త్ సూపర్‌వైజర్ వీరేశ్, సిబ్బంది ఉన్నారు.

నేత్రదానం..

రాజేశం(ఫైల్)

ఓదెల, డిసెంబర్ 27: ఓదెలకు చెందిన ఇందుర్తి రాజేశం బుధవారం మృతి చెందగా అతడి కళ్లను కుటుంబ సభ్యులు దానం చేశారు. సదాశయా ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు భీష్మాచారి నేత్రదానం గురించి కుటుం బ సభ్యులకు అవగాహన కల్పించగా, కళ్లను దానం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అభినందించారు.

పూర్వ విద్యార్థుల చేయూత

పాలకుర్తి, డిసెంబర్27: బసంత్‌నగర్ జడ్పీహెచ్ఎస్ 2000-2001 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు బుధవారం తోటి స్నేహితురాలి కుటుంబానికి రూ.50వేల ఆర్థికసహాయం చేశారు. క్లాస్‌మేట్ సున్నంప్రభావతి భర్త సున్నం మల్లేశ్ 4 నెలల క్రితం గుండెపోటుతో చనిపోగా, ప్రభావితి కుటుంబానికి రూ.50వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందజేశారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సూరసమ్మయ్య, మైనార్టీ ప్రధానకార్యదర్శి మహ్మద్ ఇబ్రహీం, మూడవత్ రవి, సర్వ శ్రీనివాస్, కాయిదాల చారి, రమాదేవి, హసీనా, సునీత, ప్రవంతి, రాజేశ్వరి, వసంత, సుమలత, కరుణ, శారద పాల్గొన్నారు.

స్పెషల్ బస్సులు నడపాలి

పెద్దపల్లి టౌన్, డిసెంబర్ 27: మహాలక్ష్మి పథకం అమలుతో బస్సులన్నీ మహిళలతో నిండిపోతున్నందున స్టూడెంట్స్ కోసం స్పెషల్ బస్సులు నడపాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం పెద్దపల్లి బస్‌స్టేషన్‌లో వేళకు బస్సులు రాక విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారని గోదావరిఖని మేనేజర్ నాగభూషణంకు వినతి పత్రం అందజేశారు. పెద్దపల్లికి ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది విద్యార్థులు చదువుకొనేందుకు వస్తారన్నారు. వీరు బస్సులేక సకాలంలో విద్యాసంస్థలకు చేరుకోవడం లేదన్నారు. ఇక్కడ కరీంనగర్ విభాగ్, హస్టల్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, రవికుమార్, శశికుమార్, తదితరులు ఉన్నారు.

పీఎఫ్ అవగాహన సదస్సు

పెద్దపల్లి, డిసెంబర్ 27: ప్రావిడెంట్ ఫండ్ ఆవశ్యకత, కార్మికులకు భద్రత, భరోసా, పీఎఫ్ ఎన్‌రోల్‌మెంట్, ఈసీఆర్ పలు అంశాలపై కరీంనగర్ రీజినల్ పీఎఫ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారి ఏనుగు మోహన్‌రెడ్డి బుధవారం పెద్దపల్లి రైల్వేస్టేషన్ ఆవరణలోని రైల్వే గుడ్ షెడ్ కార్యాలయంలో కార్మికులకు అవగాహన కల్పించారు. తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ నేత ఏ వెంకట్‌రెడ్డి, పెద్దపల్లి రైల్వే హమాలీ కో- ఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగ సంపత్ యాదవ్, ఉపాధ్యక్షుడు చిట్టబోయిన మోహన్, డైరెక్టర్లు పాలేటి వెంకటేష్, శ్రీశైలం, దాగిటి రవి, సలేంద్ర రాజు, తోకల సతీష్, తోకల వెంకటేశ్ పాల్గొన్నారు.

రిప్లబిక్‌డే పరేడ్‌కు ఖని ఎన్‌సీసీ విద్యార్థి

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 27: దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద ప్రతిష్టాత్మకం గా నిర్వహించనున్న జనవరి 26 రిప్లబిక్‌డే పరేడ్‌కు గోదావరిఖని సెక్రెడ్‌హార్ట్ స్కూల్ 9వ తరగతి ఎన్‌సీసీ విద్యార్థి ఎస్‌కే రియాజ్ ఎంపికయ్యారు. బుధవారం రియాజ్ ఢిల్లీకి బయల్దేరారు. రియాజ్ ఎంపికపై స్కూల్ కరస్పాండెంట్ లవీల్లి జాకబ్, ప్రిన్సిపాల్ జ్యోత్స్న,ఎన్‌సీసీ ఫస్ట్ ఆఫీసర్ జ్యోత్స్న హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

కిటకిటలాడిన మల్లన్న ఆలయం

ఓదెల, డిసెంబర్ 27: ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం భక్తులతో కిటకిటలాడింది. సమ్మక్క-సారలమ్మ జాతర సమీపిస్తుండడంతో అంతకు ముందే దేవాలయాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం అనవాయితీ. సుదూర ప్రాంతాల నుంచి రైళ్లు, బస్సులు, ప్రత్యేక వాహనాల ద్వారా ఆలయానికి తరలివచ్చారు. స్వామి వారి సన్నిధిలో పసుపు, కుంకుమ, పిండిలతో ముగ్గులతో పట్నాలు వేశారు. బోనం వండి స్వామి వారికి నైవేద్యం పెట్టారు.

నేటి నుంచి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

మంథని, డిసెంబర్ 27: కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుకోసం ప్రజా పరిపాలన దరఖాస్తులను నేటి నుంచి స్వీకరించనున్నారు. ఇందుకు మంథని మున్సిపల్‌తో పాటు మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఏర్పాట్లు చేశారు. ఆయా కేంద్రాల వద్ద ఇన్‌చార్జిలు, సిబ్బంది నియమించగా టీం లీడర్లు తహసీల్దార్లు, ఎంపీడీవోలు,మున్సిపల్ కమీషనర్, సీడీపీవోలు వ్యవహరించనున్నారు. గురువారం నుంచి జనవరి 6 వరకు అర్జీలు తీసుకుంటారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించనున్నారు.

మంథని మున్సిపాలిటీలో..

మంథని మున్సిపల్‌లో తొలిరోజూ చైతన్యపురి కాలనీలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో 1వ వార్డు, పోచమ్మవాడలోని గణపతి మండపం 8వ వార్డు, 29న కాలేజీ గ్రౌండ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2వ వార్డు, గర్ల్స్ హైస్కూల్‌లో 9వ వార్డు, 30న మున్సిపల్ కార్యాలయంలో 3వ వార్డు, గర్ల్స్ జూనియర్ కాలేజీలో 10వ వార్డు, జనవరి 2న గంగాపురి ప్రైమరీ స్కూల్‌లో 4వ వార్డు, మున్సిపల్ కార్యాలయంలో 11వ వార్డు, 3న కూచీరాజ్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో 5వ వార్డు, మున్సిపల్ కార్యాలయంలో 12వ వార్డు, 4న బోయినిపేటలోని ప్రాథమిక పాఠశాలలో 6వ వార్డు, పెంజేరుకట్టలోని గణపతి మండపంలో 13వ వార్డు, 5న శ్రీ కన్యకాపరమేశ్వరీ ఫంక్షన్ హాల్‌లో 7వ వార్డు ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు.

మంథని రూరల్‌లో..

మంథని రూరల్, డిసెంబర్ 27: 28న భట్టుపల్లి, వెంకటాపూర్, అక్కెపల్లి, లక్కెపూర్, నాగారం, కన్నాల, దుబ్బపల్లి, సిరిపురం, 29న మైదుపల్లి, గాజులపల్లి, రచ్చపల్లి, గుమునూరు, 30న అడవిసోమన్‌పల్లి, నాగెపల్లి, ఖానాపూర్, ఖాన్‌సాయిపేట, మల్లేపల్లి, విలోచవరం, బెస్తపల్లి, చిల్లపల్లి, 2న ఆరెంద, మల్లారం, పుట్టపాక, నగరంపల్లి, పోతారం, ఉప్పట్ల, బిట్టుపల్లి, గద్దలపల్లి, 3న గుంజపడుగు, కాకర్లపల్లి, ఎక్లాస్‌పూర్, సూరయ్యపల్లి, గోపాల్‌పూర్, చిన్న ఓదాల.

కమాన్‌పూర్‌లో..

కమాన్ పూర్, డిసెంబర్ 27: 28న గుండారం, 29న గొల్లపల్లి, పేరపల్లి, 30న రొంపికుంట, 2న జూలపల్లి, 3న కమాన్‌పూర్, పెంచికల్‌పేట, 4న నాగారం, 5న సిద్ధిపల్లె.

రామగిరిలో..

రామగిరి, డిసెంబర్ 27: 28న బుధవారంపేట, సుందిళ్ల, 29న చందనపూర్, నాగేపల్లి, 30న రత్నాపూర్, వెంకట్రావుపల్లి, జనవరి 2న బేగంపేట, పన్నూరు, 3న లద్నాపూర్, లొంకకేసారం, కల్వచర్ల, 4న ఆదివారంపేట, ముస్త్యాల, 5న జల్లారం, రాజాపూర్, 6న పెద్దంపేట, నవాబుపేట.

ముత్తారంలో..

ముత్తారం: 28న ఓడెడ్, 29న ఖమ్మంపల్లి, 30న హరిపూరం, మైదంబండ, 2న సీతంపేట, దర్యాపూర్, 3న కేశనపల్లి, లక్కారం, 4న ఇప్పలపల్లి, పోతారం, ముత్తారం, 5న అడవిశ్రీరాంపూర్, మచ్చుపేట, పారుపల్లి.

గ్రామసభల నిర్వహణపై సన్నాహక సమావేశం

జూలపల్లి, డిసెంబర్ 27: ప్రజా పాలన గ్రామ సభల నిర్వహణపై జూలపల్లిలో అధికారులు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాల వద్ద 100 కుటుంబాలకు ఒక్కో కౌంటర్ కేటాయించాలని సూచించారు. ఇక్కడ మండల ప్రత్యేకాధికారులు రంగారెడ్డి, మాధవి, తహసీల్దార్ బషీరొద్దీన్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, ఎంపీవో కిరణ్, ఏవో ప్రత్యూష, ఏఈలు అశోక్, సువిశాల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తోట లక్ష్మి, ఏపీవో సదానందం పాల్గొన్నారు.

మంథని: మంథని మున్సిపల్ కార్యాలయం

నేటి నుంచి గ్రామ సభలు

మండలంలో గురువారం నుంచి జనవరి 5 వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ బషీరొద్దీన్, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు తెలిపారు. 84 కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. 28న నాగులపల్లి, వెంకట్రావ్‌పల్లి, 29 తేదీన కాచాపూర్, చీమలపేట, 30న తేలుకుంట, వడ్కాపూర్, జనవరి 2న పెద్దాపూర్, కీచులాటపల్లి, 3న కోనరావుపేట, కుమ్మరికుంట, 4న జూలపల్లి, బాలరాజ్‌పల్లి, 5న అబ్బాపూర్‌లో గ్రామ సభలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ప్రజలు దరఖాస్తుతోపాటు, రేషన్, ఆధార్ కార్డు జత చేయాలని సూచించారు.

కాల్వశ్రీరాంపూర్ మండలంలో..

కాల్వశ్రీరాంపూర్, డిసెంబర్27: మండలంలోని ఆయా గ్రామాల్లో నేటి నుండి ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జాహెద్‌పాషా తెలిపారు. 28న అంకంపల్లి, ఆరెపల్లె, ఆశన్నపల్లె, చిన్నరాత్‌పల్లి, ఇద్లాపూర్, గంగా రం, 29న ఇప్పలపల్లి, జాఫర్‌ఖాన్‌పేట, కూనారం, కిష్టంపేట, లక్ష్మీపురం, మడిపల్లి, 30న మడిపల్లి కాలనీ, మల్యాల, మంగపేట, మీర్జంపేట, మొట్లపల్లి, పందిల్ల, జనవరి2న పెద్దంపేట, పెద్దరాత్‌పల్లి, పెగడపల్లి, కాల్వశ్రీరాంపూర్, తారుపల్లి, వెన్నంపల్లిలో గ్రామ సభలు ఉంటాయన్నారు.

గ్రామసభలు పకడ్బందీగా నిర్వహించాలి

ధర్మారం,డిసెంబర్27: మండలంలో గురువారం నుంచి ప్రజాపాలన గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ సూచించారు. స్థానిక మండల పరిషత్ ఆఫీసులో సర్పంచులు, జీపీ కార్యదర్శులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు మండలంలోని 29 పంచాయతీల్లో సభలు ఉంటాయని వివరించారు. సమావేశంలో ఎంపీడీవో జయశీల, తహసీల్దార్ రజిత, ఎంపీవో రమేశ్, ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సలామొద్దీన్ పాల్గొన్నారు.

గ్రామాల వారీగా సభలు

ఈ నెల 28 నుంచి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జయశీల తెలిపారు. 28న ధర్మారం, ఎర్రగుంటపల్లి, నంది మేడారం, నర్సింగాపూర్, నాయకంపల్లి, కొత్తపల్లి, 29న బొట్లవనపర్తి, బుచ్చయ్యపల్లి, చామనపల్లి, న్యూ కొత్తపల్లి, కటికెనపల్లి, 30న గోపాల్‌రావుపేట, ఖిలావనపర్తి, కొత్తూరు, లంబాడి తండా (కే), మల్లాపూర్, 2న బంజేరుపల్లి, కమ్మర్‌ఖాన్‌పేట, పత్తిపాక, పెర్కపల్లి, రచ్చపల్లి, రామయ్యపల్లి, 3న బొమ్మారెడ్డిపల్లి, దొంగతుర్తి, లంబాడి తండా (బి),4న నర్సింహులపల్లి, పైడిచింతలపల్లి, సాయంపేట, 5న కానంపల్లి గ్రామాలలోసభలు ఉంటాయని ఆమె వివరించారు.

పెద్దపల్లిలో వార్డు సభలకు ఏర్పాట్లు

పెద్దపల్లి, డిసెంబర్27: పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 36వార్డుల్లో సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని కమిషనర్ ఆకుల వెంకటేశ్ తెలిపారు. బల్దియా ఆఫీసులో వార్డు ఆఫీసర్లు, మెప్మా, ఆర్పీ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. 28న ఉదయం 1, 2,3 వార్డుల్లో, మధ్యాహ్నం 4, 5, 6 వార్డుల్లో, 29న ఉదయం 7, 8,9 వార్డుల్లో, మధ్యాహ్నం 10, 11, 12 వార్డుల్లో, 30న ఉదయం 13, 14, 15 వార్డుల్లో, మధ్యాహ్నం 16, 17, 18 వార్డుల్లో, జనవరి 2వ ఉదయం 19, 20, 21 వార్డుల్లో, మధ్యాహ్నం 22, 23, 24 వార్డుల్లో, 3న ఉదయం 25, 26, 27 వార్డుల్లో, మధ్యాహ్నం 28, 29, 30 వార్డుల్లో, 4న ఉదయం 31, 32, 33 వార్డుల్లో, మధ్యాహ్నం 34, 35, 36 వార్డుల్లో సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. మున్సిపల్ మేనేజర్ కే శివప్రసాద్, ఎంఏఈ సతీశ్‌కుమార్ ఉన్నారు.

ఏర్పాటు చేసిన కౌంటర్లు..

పెద్దపల్లిలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, మున్సిపల్ మేనేజర్ కే శివప్రసాద్, ఎంఏఈ కే సతీశ్ కుమార్‌ను టీమ్ లీడర్లుగా నియమించారు. పట్టణంలో కుటుంబాల సంఖ్య 12, 566 ఉండగా 112 కౌంటర్లు ఏర్పాటు చేశారు. అయితే 11, 21, 33, 36 వార్డుల్లో 4 కౌంటర్ల చొప్పున, మిగితా వార్డుల్లో 3 క